Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 234 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 26 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ లీసా గిల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు శుభాకాంక్షలు తెలిపిన సీఎం. లోక్ భవన్‌లో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేసిన జస్టిస్ లీసా గిల్.

## ల్యాండ్ పూలింగ్ కొనసాగుతున్న తీరుపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష



**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతున్న తీరుపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష. హాజరైన ఎమ్మెల్యేలు శ్రవణ్ కుమార్, భాష్యం ప్రవీణ్, సీఆర్డీయే కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్లు భార్గవ తేజ, కార్తీక్, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్మార్వోలు. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్‌లో భూములిస్తున్న రైతులకు మే 1 నుంచి కౌలు నిధులు జమ చేయాలని సమావేశంలో నిర్ణయం. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే లైన్, రైల్వే స్టేషన్ కోసం 7 గ్రామాల్లో కొనసాగుతున్న ల్యాండ్ పూలింగ్. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి నారాయణ. ఎంజాయ్‌మెంట్ సర్వే త్వరితగతిన చేయాలని అధికారులకు సూచించిన మంత్రి. లెగసీ వేస్ట్, ఫ్రెష్ వేస్ట్ నిర్వహణ ఏజెన్సీలతో మంత్రి నారాయణ సమీక్ష. లెగసీ వ్యర్థాలను త్వరితగతిన పూర్తిగా తొలగించాలని ఆదేశించిన మంత్రి. ఫ్రెష్ వేస్ ప్లాంట్‌ల ఏర్పాటు త్వరగా పూర్తి చేసి వ్యర్థాల నిర్వహణ ప్రారంభించాలని సూచించిన మంత్రి. ప్లాంట్‌ల ఏర్పాటుకు స్థలం ఇబ్బందిగా ఉన్న చోట కలెక్టర్లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మంత్రి.

## గవర్నర్‌ను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** లోక్ భవన్‌కు వెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు. స్వల్ప అస్వస్థత కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన గవర్నర్‌ను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితిపై యోగక్షేమాలు తెలుసుకున్న సీఎం. గవర్నర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం చంద్రబాబు.

## లోధి ఎస్టేట్‌లో కేజ్రీవాల్ శీష్ మహల్ 2... బీజేపీ ఆరోపణలను తిప్పికొట్టిన ఆప్




**న్యూఢిల్లీ:** లోధి ఎస్టేట్ ప్రభుత్వ బంగ్లాలోకి ఇటీవల మారిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై మరోసారి బీజేపీ విమర్శలు గుప్పించింది. కేజ్రీవాల్ తన అధికారిక నివాసాన్ని ప్రైవేటు మనీతో లగ్జరీ ఇల్లుగా మార్చుకున్నారని, రెండో శీష్ మహల్ (అద్దాలమేడ) నిర్మించుకున్నారని బీజేపీ ఆరోపణలు చేసింది. అయితే ఆరోపణలను ఆమ్ ఆద్మీ పార్టీ తోసిపుచ్చింది. నిరాడంబర జీవితాన్ని గడుపుతానని చెప్పిన కేజ్రీవాల్ శీష్ మహల్-2ను నిర్మించుకున్నారని, విలాసవం తమైన జీవితానికి ఆయన అలవాటు పడ్డారని ఢిల్లీ ప్రజాపనుల శాఖ మంత్రి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ శనివారంనాడిక్కడ మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీ ధురంధర్ ఓటర్లు శీష్ మహల్ నుంచి కేజ్రీవాల్‌ను పంపించేయడంతో కేజ్రీవాల్ పంజా బ్‌కు షిఫ్ట్ అయ్యారని, అక్కడ ఒక భవనాన్ని ఆక్రమించుకున్నారని, ఇప్పుడు లోధి ఎస్టేట్‌లో శీష్ మహల్-2న నిర్మించుకున్నారని చెప్పారు. జాతీయ పార్టీగా ఆప్ చీఫ్‌కు కేంద్రం టైప్-7 బంగ్లా కేటాయించిందని, అయితే అందులో అత్యంత విలాసవంతమైన సౌకర్యాల కోసం ప్రైవేటు మనీ ఖర్చు చేశారని అన్నారు. ఎంత డబ్బు ఖర్చు చేశారు? ఆ సొమ్ము ఎక్కడిది అని ప్రశ్నించారు. లోధి ఎస్టేట్ ఫోటోలను మీడియా ముందు ఆయన ప్రదర్శించారు.

**నిజం కాదు.. ఫేక్**

శీష్ మహల్ 2 పేరుతో వర్మ విడుదల చేసిన ఫోటోలు నిజం కాదని, ఫేక్ అని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి అతిషి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'వర్మ విడుదల చేసిన ఫోటోలు నకిలీవి. అవి కేజ్రీవాల్ ఇంటికి సంబంధించినవి కావు. రేఖాగుప్తా (ముఖ్యమంత్రి), లెఫ్టినెంట్ గవర్నర్ సాహిబ్ కూడా తమ ఇళ్లు తెరిచి చూపించాలి. కేజ్రీవాల్ కూడా తన ఇల్లు చూపిస్తారు. అప్పుడు ఎవరి ఇల్లు విలాసవంతంగా ఉందో ప్రజలే నిర్ణయి స్తారు' అని అతిషి అన్నారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌పై వర్మ గెలిచారు.

## ప్రతిష్టాత్మక మీడియా సంస్థ ఎకనామిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు






**ముంబై:** ప్రతిష్టాత్మక మీడియా సంస్థ ఎకనామిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు. అవార్డుల కార్యక్రమంలో ముఖాముఖి మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు. దేశంలో ఆర్థిక సంస్కరణల తర్వాత నేను ఉమ్మడి ఏపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని కావటం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో సంస్కరణలకు ముందు తర్వాత భారత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020ను అమలు చేశాం. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవే. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇప్పుడు 2047 వికసిత్ భారత్ రూపకల్పన చేశారు. అందులో ఏపీ అగ్రస్థానంలో ఉండాలన్నదే నా ఆకాంక్ష. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. ఇప్పుడు క్వాంటం, ఏఐలాంటి ఆధునిక టెక్నాలజీలు అందుబాటులోకి వచ్చేశాయి. ఇప్పుడు ఆ టెక్నాలజీలను అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాల్సి ఉంది. గతంలో విద్యుత్ సంస్కరణల్ని కూడా ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసి మిగులు విద్యుత్ సాధించాం. రాష్ట్రంలో వినియోగదారులకు మేలు కలిగేలా నియంత్రణా కమిషన్‌ను కూడా తీసుకు వచ్చాం. సౌర, పునరుద్పాదక విద్యుత్‌కు కూడా పెద్దఎత్తున భారత్‌లో ప్రోత్సాహం కల్పించాం. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ, బ్యాటరీ, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ అమ్మోనియాలాంటి రంగాల్లో విద్యుత్ ఉత్పత్తి కావాలి. అప్పుడే ఇంధన రంగంలో భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. డీజిల్, పెట్రోలు, గ్యాస్‌లాంటి ఇంధనాలతో పాటు విద్యుత్ ఉత్పత్తి అనేది కీలకం. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తేనే మనకు ప్రయోజనాలు ఉంటాయి. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన చేయాలని ప్రధాని లక్ష్యం విధిస్తే అందులో ఏపీ 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా ముందడుగు వేశాం. ప్రోజ్యూమర్ అనే విధానంలో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పాదన చేసి త్వరలోనే ఎగుమతులు సాధించగలుగుతాం. గతంలో సౌర విద్యుత్ ప్యానళ్ల కోసం చైనాపై ఆధారపడే వాళ్లం. ఇప్పుడు వాటిని దేశీయంగానే ఉత్పత్తి చేయగలుగుతున్నాం. గ్రీన్ అమ్మోనియాలాంటి వాటి ద్వారా ఈ ఇంధన లక్ష్యాలను చేరుకోగలుగుతాం. డేటా సెంటర్లకు కూడా పెద్ద ఎత్తున విద్యుత్ కావాలి. గూగుల్ సంస్థ విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. 28న మేం విశాఖలో గూగుల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం చేయటం ద్వారా దేశానికి టెక్ క్యాపిటల్‌ను ఏర్పాటు చేయగలిగాం. ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ద్వారా నాకు మరో నగర నిర్మాణం చేసే అవకాశం దక్కింది. ఫ్యూచర్ సిటీగా గ్రీన్, బ్లూ సిటీ, నెట్ జీరో కాన్సెప్టుతో హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. సంస్కరణలు సంపదను సృష్టిస్తాయి. రెవెన్యూ వస్తేనే సంక్షేమం చేయగలం. అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా కీలకమైన అంశం. మన సమాజం కేవలం మిలియనీర్లు, బిలియనీర్ల కోసం మాత్రమే కాదు. సాధారణ ప్రజలది కూడా. అందుకే పీ4 పేరిట వారిని ఆదుకునేందుకు ఓ ప్రత్యేక కార్యక్రమానికి కూడా రూపకల్పన చేశాం. సమాజంలో ప్రతీ ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందాలి. ఆ కోణంలోనే మా చర్యలు ఉంటాయి. ఎంబీకే 10-20 అనే ఫార్ములాతో సమాజంలో అట్టడుగున ఉండిపోయిన వారిని సంపద ఆర్జించిన వారు ఆదుకోవటమే ఈ కార్యక్రమం. భారత్‌కు అత్యుత్తమ పెర్ఫార్మర్-రిఫార్మర్‌గా ప్రధాని మోదీ ఉన్నారు.

## ఏపీలో పెట్రోల్ బంకుల మూసివేతపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్‌తో అధికారుల చర్చలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీలో ఇంధన కొరత లేకుండా చూడాలంటూ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏప్రిల్ కంటే పది శాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.



# ఇక నుంచి హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తా

**- ప్రజల ఆరోగ్యమే ముఖ్యం - హోటళ్ల పరిసరాలు, వంట గది అత్యంత పరిశుభ్రంగా ఉండాలి - మాంసాన్ని నిల్వ చేసినా, గడువు తీరిన పదార్థాలను వినియోగించినా హోటళ్ళను సీజ్ చేస్తాం - ఒకసారి వినియోగించిన నూనెను మళ్ళీ వాడరాదు - నిబంధనలు పాటించకుంటే హోటళ్ల నిర్వాహకులపై కఠిన చర్యలు - ఎలాంటి సిఫారసులను ఒప్పుకునేది లేదు - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరిక - నగరంలోని హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ అజితా వేజెండ్ల**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు "నగరంలోని హోటళ్ళను ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీలు చేస్తాం... ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని జిల్లా కలెక్టర్ హోటల్ నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని పలు హోటళ్లను ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కలెక్టర్, ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్ రియాజ్, బసోటో హోటళ్లను తనిఖీ చేసి ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రియాజ్ హోటల్ లో పరిసరాలు పరిశుభ్రంగా లేవని, శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బిర్యానీని స్వయంగా పరిశీలించారు. కిచెన్‌లో ఉన్న చికెన్‌ను ప్లాస్టిక్ కవర్లలో ఉంచకూడదని, పెరుగు ప్యాకెట్ ఎక్స్పైరీ డేట్ గడువు ఒక్కరోజుతో ముగుస్తుంటే ఇంకా ఎందుకు వాడకుండా ఉంచారని నిర్వాహకులను ప్రశ్నించారు. పెరుగును ఉదయాన్నే తీసుకొచ్చామని సాయంత్రం వంటకానికి వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్ళ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పకుండా పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన తాజా ఆహార పదార్థాలను అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా నిల్వ ఉంచకూడదని సూచించారు. ప్రధానంగా హోటల్లో పరికరాలు, వంటగది, భోజనశాల అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, తాజా నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని ఆదేశించారు. మాంసాన్ని నిల్వ ఉంచినా, వినియోగదారుల నుంచి హోటళ్ళపై ఏ ఒక్క ఫిర్యాదు అందినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోటల్ రియాజ్, బసట హోటళ్లకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇంప్రూవ్మెంట్ నోటీసులను జారీ చేశారు. రెండు వారాల్లోగా హోటల్‌లను పరిశుభ్రంగా, పరిసరాలను, వంటగదిని అత్యంత పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్ళ నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావు, తూనికల కొలతల అధికారి ఐజాక్,ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామకృష్ణ మిషన్ శ్రీ మద్రామాయణోత్సవాలు ప్రారంభం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ పద్య సారస్వత పరిషత్ 3వ మైలులో ఉన్న రామకృష్ణ మిషన్ నందు మద్రామాయణోత్సవాలు ప్రారంభమైనాయి. మిషన్ కార్యదర్శి స్వామి హృదానంద జీ మహరాజ్ వారు ఈ సమావేశాలను ప్రారంభించారు. రామాయణ ప్రాశస్త్యాన్ని సోదాహరణంగా వర్ణించారు. పరిషత్ అధ్యక్షులు పోలవరపు లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహించగా కార్యదర్శి డాక్టరు చీమకుర్తి వేంకటేశ్వరరావు సభాసంచాలకులుగా వ్యవహరించారు. ఐనవోలు శ్రీనివాస చక్రపాణి (జువాలజీ లెక్చరర్ విడవలూరు) రామాయణంలోని బాలకాండపై ఉపన్యసించారు. ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు రీజియన్ అధ్యక్షులు నలుబోలు బలరామయ్య నాయుడు సభాపోషకులుగా వ్యవహరించి రామాయణ విశిష్టతను వివరించారు. రామకృష్ణ మిషన్ ప్రవాచకులు కులు డాక్టర్ మోహనరాజు మాట్లాడుతూ రామాయణ సభలను ప్రశంసించారు. ముఖ్య అతిథులుగా తమ సందేశాన్ని యిచ్చారు శ్రీ చక్రపాణి గారు రామాయణ అవతరణాన్ని గూర్చి, శ్రీరాముని గుణగణాలను గూర్చి చక్కగా వివరించారు. రామాయణంలోని పాత్రల స్వభావాలను సోదాహరణంగా పేర్కొని రసజ్ఞులనలరించారు.స్వామీజీని ముఖ్య అతిథులను ఉపన్యాసకులను పరిషత్ వారు మిషన్ వారు ఘనంగా సన్మానించారు. ప్రసాద వితరణతో నాటి సభ విజయవంతమైంది సుబ్బారావు, లక్ష్మీనారాయణ, నాగరాజారావు, సి.జయప్రసాదు, కోట శ్రీరామమూర్తి, ఆదిలక్ష్మి తదితర భక్తులు హాజరయ్యారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం చంద్రబాబు నాయుడు

**- మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ కానున్న కోవూరు.. పట్టణ స్థాయి వసతుల కల్పనే లక్ష్యం - కిసాన్ సెజ్‌కు పూర్వవైభవం.. టాటా వంటి దిగ్గజ కంపెనీల రాకతో యువతకు భారీగా ఉపాధి - ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు వస్తున్నాయి, ఉద్యోగాల కోసం యువత వలసలు వెళ్లక్కర్లేదు - నిరుద్యోగ యువతకు పారిశ్రామిక శిక్షణకై విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నాం - ఎండ తీవ్రత నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం - కోవూరు పర్యటనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపిస్తూ.. కేవలం 22 నెలల పాలనలోనే అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో అమలు చేస్తున్నామన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు పంచాయతీలోని 17వ మరియు 18వ వార్డుల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఆమె ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వ పాలనలో కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎండ తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తగా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలనలో రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయని, ఆ పరిస్థితులను చక్కదిద్దుతూ ప్రతి గ్రామంలో తాగునీరు, సిసి రోడ్లు, డ్రైన్లు మరియు స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఒక్క కోవూరు పంచాయతీలోనే 2 కోట్ల33 లక్షలతో 56 అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని క్లీన్ కోవూరు కార్యక్రమంలో భాగంగా బాపన కాలువ సిల్ట్ క్లియరెన్స్ చేపట్టామని వివరించారు. పీటర్స్ కెనాల్‌పై బ్రిడ్జ్ నిర్మాణంతో దశాబ్దాల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపామని త్వరలోనే మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కానున్న కోవూరులో పట్టణ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తామని ఈ సందర్భాంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. గత 30 ఏళ్లుగా నిలిచిపోయిన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కూటమి ప్రభుత్వం కదలిక తెచ్చిందని టాటా వంటి దిగ్గజ కంపెనీలు ఇక్కడ పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గార్ల కృషితో నెల్లూరు జిల్లాకు బీపీసీఎల్‌లాంటి భారీ పరిశ్రమ రానుందని తద్వారా యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె ప్రకటించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 76 లక్షల 32 వేల ఆర్థిక ప్యాకేజీతో గుమ్మళ్ళ దిబ్బ మరియు పాటూరు చేనేత కార్మికుల కోసం మినీ క్లస్టర్ సాధించామని దీనివల్ల 200 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పేదల ఆకలి తీర్చే కోసం అన్నా క్యాంటీన్ అలాగే సిఎంఆర్‌ఎఫ్ ద్వారా నియోజకవర్గంలో 61 మందికి రూ. 73 లక్షల ఆర్థిక సాయం అందించామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, లోకేష్ ఆధునికత, పవన్ కళ్యాణ్ కార్యదక్షతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే కొనియాడారు. సూపర్ సిక్స్ హామీలైన దీపం-2, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజాహిత పాలన అందిస్తున్నామని, సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన ముఖ్య నాయకులతో పాటు అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విపిఆర్ ట్రస్ట్‌తోనే కంటి చూపు సాధ్యం

**- రామతీర్థంలో విపిఆర్ నేత్ర ఉచిత వైద్యం : బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్దన్ రావు**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాజకీయాల్లో లబ్ది కోసం వచ్చే నేతలు సంఖ్య అధికంగా ఉంటుంది. కానీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో ప్రజలకు సేవలో భాగంగా విపిఆర్ ట్రస్ట్, నేత్ర ఉచిత వైద్య శిబిరంలు గ్రామాలకే వెళ్లి వేలాది మందికి కంటిచూపు ప్రసాదిస్తున్నందుకు బాధితులు సంతోషం అధిక సంఖ్యలో వ్యక్తం చేస్తున్నట్లు బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్దన్ రావు అన్నారు. జిల్లాలో రెండో విడతలో భాగంగా విడవలూరు మండలం లోని రామతీర్థం పంచాయతీలో విపిఆర్ నేత్ర శిబిరంలో కంటి చికిత్సలు వందలాది మందికి జరగడం విపిఆర్ దంపతుల ఇచ్చిన వరమేనని వనమాల కొనియాడారు. ఈ రోజుల్లో అధిక శాతం మంది స్వార్థ ప్రయోజనాలకు పని చేసేవాళ్ళు ఉన్నారని ఇటువంటి సందర్భాలలో పుణ్య దంపతులు అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కృషి అపారమైందని అన్నారు. ప్రతి నిత్యం ప్రజలు కొరకు పని చేసే మనసు తత్వం కలిగిన విపిఆర్ దంపతులకు రుణ పడి ఉంటామని అన్నారు. ప్రజా ప్రతినిధిలాగా చేసే పని కన్నా సొంత నిధులతో ప్రజాభివృద్ధికి చేపట్టే పనులే ఎక్కువగా ఉంటాయని అన్నారు. ప్రజా క్షేత్రములో పరుగులు తీసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న వేమిరెడ్డి పుణ్యదంపతులకే సాధ్యం అయిందని అన్నారు. రామతీర్థంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు కటారి సుబ్రహ్మణ్యం, చలగా వెంకయ్య, నాటారు విజయకుమార్, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, కాపులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 11వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ నందు ఆల్ ఇండియా సుమన్ యువసేన ఆధ్వర్యంలో 11వ రాష్ట్ర స్థాయి కరాటే ఇన్విటేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి హాజరై పిల్లలు చేసిన కరాటే వీక్షించే పిల్లల్ని అభినందించారు. ఈ సందర్భంగా అమ రావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు ఎంతో అవసరమని, ముఖ్యంగా బాలికలు తమ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. విద్యతో పాటు శారీరక దారుఢ్యం, ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సుమన్ యువసేన అధ్యక్షుడు ఎస్.కె.రషీద్, డైరెక్టర్ క్రాంతి, ఇబ్రహీం, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# మే 14, 15 తేదీలలో సింహపురి ఇంటర్నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్

## - కళాభిమానులకు అద్భుతమైన అవకాశం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని విజయ మహల్ గేట్ విశ్రాంత్ హోటల్ నందు సింహపురి ఇంటర్నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్ నగరంలోనే కళాభిమానులకు అద్భుతమైన అవకా శంగా సత్యాంజలి అకాడమీ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ కొచ్చిన్ ఆధ్వర్యంలో సింహపురి ఇంటర్నేషనల్ డాన్స్ ఫెస్టివల్ 3వ ఎడిషన్ మే 14, 15 తేదీలలో టౌన్ హాల్‌లో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన అనుపమ మోహన్ మలయాళ దర్శకుడు మోహన్‌ని పెళ్లి చేసుకుని కేరళలో స్థిరపడి కూచిపూడి నృత్యానికి అంకితభావంతో అకాడమీ స్థాపించి వందలాది శిష్యులను తీర్చిదిద్దారని తెలిపారు.

సింహపురి డాన్స్ ఫెస్టివల్ మూడో ఎడిషన్ ఘనంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ నృత్యం పై ఆసక్తి ఉన్నవారు ఈ వేదికను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రఖ్యాత గురువు వెంపటి చిన్న సత్యం మొదటి తరం శిష్యురాలైన అనుపమ మోహన్ తమ ప్రతిభతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. మంజుభార్గవి శోభా నాయుడు వంటి ప్రముఖులతో సమానంగా నిలిచిన ఆమె తన జన్మభూమిపై ఉన్న ప్రేమతో ఒక ఉత్సావాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కళాభిమానులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9495922768, 9496362768.



# కాలువల మరమ్మతులపై వెంటనే చర్యలు తీసుకోండి : మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి



**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో రానున్న పంటకాలానికి సాగునీ టిని విడుదల చేసేలోపు కాలువల పూడికతీత, మరమ్మతు పను లను తక్షణమే చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రైతులకు సమయానికి సాగునీరు అందాలంటే ముందస్తు చర్యలు అత్యవసరమని స్పష్టం చేశారు. రెండో పంటకు సాగునీరు విడుదల నేపథ్యంలో నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో జలాశయంలో ప్రస్తుతం ఉన్న 58 టీఎంసీల నీటిలో 49 టీఎంసీలను వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దాదాపు 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసిన ఈ సమయంలో కాలువలు సక్రమంగా లేకపోతే నీరు చివరి దాకా చేరక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన మెంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న కాలువలు, చెరువుల మరమ్మతుల కోసం ఆత్మకూరు నియోజకవర్గంలో 199 పనులకు ఎఫ్‌డీఆర్ నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేసినప్పటికీ, ఆ పనులు ఎంత మేరకు పూర్తయ్యాయో అధికారులు ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. సుమారు రూ.10 కోట్లకు పైగా వ్యయంతో ఎఫ్‌డీఆర్ పనులు ప్రతిపాదించినట్లు తెలిసినా, ఏ మండలంలో ఎలాంటి పనులు చేపట్టారు, వాటి పురోగతి ఏమిటో స్పష్టత ఇవ్వాలని అన్నారు. అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే 165 చెరువులను తక్షణమే పరిశీలించి, సాగునీరు ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రణాళికాబద్ధంగా పనులు వెంటనే ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మేకపాటి విక్రమ్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

# టపాసుల దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

## - టపాసుల దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** టపాసుల దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల..టపాసుల దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ. నెల్లూరు నగరంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు నగరం పెన్నా నది పొర్లు కట్ట సమీపంలో ఉన్న టపాసుల విక్రయ దుకాణాలు, తయారీ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. టపాసుల విక్రయానికి, తయారీకి వ్యాపారుల వద్ద లైసెన్సులను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలను స్వయంగా పరిశీలించారు. మంటలు ఆర్పే అగ్నిమాపక పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించారు.

వ్యాపారులు, తయారీదారులు నిబంధనలు తప్పకుండా పాటిస్తూ ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ముం దస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధ నలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరగనున్న వి ఎస్ యూ కళాశాల 16వ వార్షికోత్సవం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ) కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 25వ తేదీ శనివారం అత్యంత వైభవంగా జరగనున్నాయి. వీఎస్‌యూ క్యాంపస్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భవన్, తిక్కన కళాక్షేత్రం ప్రాంగణంలో సాయంత్రం 5:00 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహక బృందం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రతిష్టాత్మక వేడుకలకు ముఖ్య అతిథులుగా వీఎస్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరు కానున్నారు. విశిష్ట అతిథిగా వీఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, గౌరవ అతిథులుగా నెల్లూరు జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి పి.వెంకట



లక్షుమ్మ, వీఎస్‌యూ ప్రొఫెసర్ సీహెచ్. విజయ, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ ఆర్.ప్రభాకర్ పాల్గొంటారని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించే ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించనున్నాయి. అనంతరం వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన తహసిల్దార్ హరికృష్ణ



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** ఎండలు ఎక్కువ అవడంతో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాహసిల్దార్ కార్యాలయంకు వచ్చు ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా పెళ్లకూరు తాహసిల్దార్ హరికృష్ణ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్ర వారం త్రాగునీరు చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు ఎక్కువ పెరగడంతో మంచినీళ్లు తగినంతగా తాగడం ద్వారా శరీరం డిహైడ్రేషన్‌కు ప్రజలు బాగుంటుందని జిల్లా అధికారులు సూచనలు మేరకు త్రాగు నీరు చలివేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్ బాయ్ సీనియర్ అసిస్టెంట్ సురేష్ బాబు, వీఆర్వోలు, సుధాకర్, వంశీ, సుమతి, తేజ, జయశంకర్ రెడ్డి తాహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## 'జమిలి' ఎన్నికల బిల్లునూ ఓడించాలి

నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశంలోని మరే ఇతర పార్టీ వంటిది కాదు. గతంలోనూ, వర్తమానంలోనూ బీజేపీ వంటి పార్టీ మరొకటి లేదు. బీజేపీ లక్ష్యం సాధ్యమైనంత తరచుగా ఎన్నికలలో విజయం సాధించడం కాదు; ఎన్నికలలో గెలిచి అధికారంలో శాశ్వతంగా ఉండడమే సుమా! ఈ దృష్ట్యా బీజేపీ, చైనా కమ్యూనిస్టు పార్టీ వంటిది. చైనా కమ్యూనిస్టు పార్టీ తన సుదీర్ఘ ప్రస్థానంలో జపనీస్ దురాక్రమణదారులతో హోరాహోరీగా పోరాడింది. 1945లో జపాన్ చిత్తుగా ఓడిపోయిన తరువాత దేశీయ కొమింగ్ టాంగ్‌తో తలపడింది. అంతర్యుద్ధం ప్రజ్వరిల్లింది. చైనా కమ్యూనిస్టు పార్టీ 1949లో అంతిమంగా జయపతాక నెగురవేసింది. తదాది చైనాలో కమ్యూనిస్టు పార్టీయే అధికారంలో కొనసాగుతోంది. మావో 1949లో ఏక పార్టీ పాలనా రాజ్య వ్యవస్థను ప్రకటించాడు. భారత్ 1947లో వలసపాలన నుంచి విముక్తి పొందింది. లౌకికవాద, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ఉపక్రమించింది. భారత రాజ్యాంగం 1950లో అమలులోకి వచ్చింది. ఈ రాజ్యాంగం బహుళ పార్టీ వ్యవస్థను అనుమతించింది. ప్రతి ఐదేళ్ల కొకసారి విధిగా ఎన్నికలు నిర్వహించాలని నిర్దేశించింది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికార బదిలీ శాంతియుతంగా జరిగేలా చేసింది. ప్రజాస్వామ్యమే భారత్, చైనాల మధ్య ఉన్న కీలక వ్యత్యాసం. తొలుత జనసంఘ్, పిదప భారతీయ జనసంఘ్, ప్రస్తుత భారతీయ జనతా పార్టీ.. భారత రాజ్యాంగాన్ని విశ్వసించినవే. జనసంఘ్ గానీ, భారతీయ జనతా పార్టీ గానీ ప్రజాస్వామ్య పాదులో మితవాద పార్టీలుగా ఎదిగాయి. మధ్యేవాద వామపక్ష పార్టీగా సుప్రసిద్ధమైన భారత జాతీయ కాంగ్రెస్ నుంచి భిన్నంగా ఉండేందుకు భారతీయ జనతా పార్టీ శతథా ప్రయత్నించింది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, లాల్‌కృష్ణ ఆడ్వాణీ నాయకత్వంలో ఆ పార్టీ దశాబ్దాల పాటు ఒక ప్రజాస్వామిక పార్టీగా ఉన్నది. అయితే బీజేపీ రాజకీయ గురువు అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు భారతదేశ రాజకీయ వ్యవస్థ, రాజ్యపాలనా పద్ధతి గురించి భిన్న దృక్పథముండేది. భారతదేశానికి ఒకే భాష, ఒకే సంస్కృతి ఒకే రాజకీయ పార్టీ ఉండాలని, సాధ్యమైనంతవరకు ఒకే మతం ఉండాలని ఆరెస్సెస్ ప్రగాఢంగా విశ్వసిస్తుంది. ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ సర్వోన్నత నాయకుడు అయిన నరేంద్రమోదీ, భారత్‌పై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దక్పథాన్ని పూర్తిగా సమర్థించే సైద్ధాంతికవాది. అయితే ఆరెస్సెస్ లక్ష్యాన్ని ఎన్నికల విజయాల ద్వారా మాత్రమే సాధించడం అసాధ్యమని గుర్తించిన వాస్తవికవాద రాజకీయవేత్త ఆయన. ఆరెస్సెస్ ఆకాంక్షిస్తున్న భారత దేశ నిర్మాణం చాలా జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా చేపట్టే చర్యల ద్వారా మాత్రమే జరగగలదని మోదీ గుర్తించారు. ఈ దృక్కోణం నుంచే (2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ) మోదీ ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ సంబంధిత, శాసన నిర్మాణ, పరిపాలనా పరమైన చర్యలు అన్నిటినీ చూడాలి. పౌరసత్వ (సవరణ) చట్టం, ఉమ్మడి పౌర స్మృతిని అమలులోకి తీసుకు వచ్చేందుకు మోదీ సర్కార్ గట్టిగా ప్రయత్నిస్తోంది. జమ్మూ-కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని తీసుకువచ్చి అమలుపరిచింది. అధికరణ 7, అధికరణ 162, రాజ్యాంగంలోని పదకొండు, పన్నెండు, పద్నాల్గవ విభాగాలలోని నిబంధనలకు సృజనాత్మక భాష్యాలు చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నిక (వన్ నేషన్-వన్ ఎలెక్షన్) బిల్లుకు పార్లమెంటు ఆమోదం సాధించేందుకు మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. ఇవన్నీ బీజేపీ ఘోషిస్తున్న వికసిత్ భారత్‌ను సాధించేందుకు ఉద్దేశించినవే. 2014-24 సంవత్సరాల మధ్య నరేంద్ర మోదీ ప్రాబల్య ప్రాభవాలు బాగా పెరిగాయి. అజేయుడు అనే కీర్తి హారతులూ అందుకున్నారు. ఈ కారణంగానే 2024 లోక్‌సభ ఎన్నికలలో దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీకి 400కు పైగా సీట్లు ఇస్తారని నరేంద్ర మోదీ గట్టిగా విశ్వసించారు. అయితే భారత ప్రజలు మరోలా ఆలోచించారు. 400కు పైగా సీట్లు కాదు కదా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధారణ మెజారిటీ కూడా ఆయనకు దక్కకుండా చేశారు. కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలపై విధిగా ఆధారపడక తప్పలేదు. 2024 నుంచి ఆయన చేస్తున్న ప్రయత్నాలన్నీ 2029 లోగా.. పోయిన బలాన్ని పునరుద్ధరించుకోవడానికి ఉద్దేశించినవే. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు-2026 పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ ప్రభుత్వం విజయం సాధించి ఉంటే ఏమయ్యేదో ఊహించడం కష్టమేమీ కాదు. చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించే పేరిట డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)ను అనుమతించి ఉండేవారు. ఎన్నికలలో బీజేపీ విజయావకాశాలకు తోడ్పడే విధంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేసి ఉండేవారు. ఈ చర్యలు దేశ పాలనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యాన్ని గణనీయంగా తగ్గించివేసి ఉండేవి. మరీ ముఖ్యంగా, 2029లో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' భావనను అమలుపరిచేందుకు ఉద్దేశించిన బిల్లుతో సహా ఇతర రాజ్యాంగ సవరణ బిల్లులు అన్నిటికీ పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ సర్కార్ సఫలమయి ఉండేది. 2024 సార్వత్రిక ఎన్నికల వరకు ఎన్నికలలో విజయం సాధించేందుకు అవసరమైన శక్తియుక్తులు అన్నీ తనకు ఉన్నాయని బీజేపీ భావించేది. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే ప్రతిపక్ష కూటమిలో చీలికలు వచ్చే అవకాశమున్నదని నేను భావిస్తున్నాను. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలు, ఒకే ఒక్క రాష్ట్రానికి పరిమితమైన పార్టీలు ప్రతిపక్ష కూటమిలో ఉన్నాయి. ఈ పార్టీలలో చాలా వాటికి పరస్పర విభేదాలు ఉన్నాయి.

# 8వ పోషణ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**- పోషణ ప్రాముఖ్యత, ప్రధాన ఉద్దేశాలపై సమావేశం - జీవిన విధానంలో మార్పుల కొరకు ప్రభుత్వం అవగాహనపై చేపడుతున్న కృషిని వివరించిన ఎమ్మెల్యే**







**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** అంబికా బాగ్ కళ్యాణ మండపంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషకాహార పక్వాడా కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న కూటమి ప్రభుత్వ ఆశయాలు కనుగంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. చిన్నారుల్లో పోషకాహారులు, చిరుధాన్యాల ప్రయోజనం వినియోగంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పోషక ఆహారాలలో చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల విటమిన్లు, ప్రోటీన్లు లభిస్తాయని, రక్త అభివృద్ధి, రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు జీవ క్రియ మెరుగుపరచడంతో శరీరం సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నీలిమ, అసిస్టెంట్ సిడిపిఓ సత్య, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ముమ్మన



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 95వ వార్డు చింతల అగ్రహారం గవరపాలెంలో జీవీఎంసి నిధులు రూపాయలు 26.50 లక్షలతో నూతనముగా జరుగుతున్న శ్రీ నూకాంభిక అమ్మవారి వీధి సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన స్థానిక జీవీఎంసి 95వ వార్డు మాజీ కార్పొరేటర్ ముమ్మన దేముడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు వేగవంతం చెయ్యాలని, వాటరింగ్ తప్పనిసరిగా చెయ్యాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు ఆళ్ళ తాతారావు, పులమరశెట్టి అప్పారావు, కాళ్ళ వెంకటరావు, బిజెపి 95, 97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, 95వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి మద్దాల శ్రీనివాసరావు, ఆడారి సన్యాసిరావు, పులమరశెట్టి సురేష్, బిజెపి 95, 97వ వార్డుల ఉపాధ్యక్షులు పిడివి.ప్రసాద్, కెవిఆర్. లక్ష్మి, కండిబోయిన మాధవి, సుంకరి విజయ శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ కెవి.సంతోష్ యాదవ్, కార్యదర్శులు చిట్టి భవాని, చొక్కాకుల మణి, గ్రామ ప్రతినిధులు పెంటకోట శంకర్, బొడ్డేటి గోవింద్, పి.సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి సౌత్ జోన్‌లో ప్రత్యేక రెవెన్యూ (ట్యాక్స్) మేళ

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు, సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు సౌత్ జోన్ పరిధిలో ప్రజలకు ఆస్తి పన్ను సంబంధిత సేవలను వేగవంతంగా మరియు సులభతరంగా అందించేందుకు ప్రత్యేక రెవెన్యూ (ట్యాక్స్) మేళాలను 25.04.2026 నుండి 30.04.2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక మేళాలలో కొత్త ఆస్తి పన్ను అసెస్‌మెంట్, యాజమాన్య మార్పిడి (మ్యూటేషన్), భవన మార్పులు / అదనపు నిర్మాణాలు, ఆస్తి విభజన, రివిజన్ పిటిషన్లు తదితర సేవలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించబడతాయి. ప్రజల సౌకర్యార్థం సౌత్ జోన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ పత్రాలు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (ఈసి), ఆధార్ ప్రతులు, లింక్ డాక్యుమెంట్లు మరియు అవసరమైన ఇతర ధృవపత్రాలతో హాజరు కావాలని అధికారులు సూచించారు. ఈ మేళాల నిర్వహణలో జోనల్ కమిషనర్ అధ్యక్షతన రెవెన్యూ ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆస్తి పన్ను సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.



# అనంతబాబును అరెస్ట్ కోరుతూ దళిత సంఘాలు నిరసన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** దళిత యువకుడు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులైన అనంతబాబు దంపతులను వెంటనే అరెస్ట్ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సామర్లకోట బ్రౌన్ పేట్ సెంటర్లో గల డా.అంబేద్కర్ పార్కులో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటన మన రాష్ట్రంలోనే గతంలో చోటు చేసుకుందని దళిత సంఘాల నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి పేర్కొన్నారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న అనంతబాబు సాక్షులను భయభ్రాంతులకు గురి చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరారీలో ఉన్న అనంతబాబును తక్షణమే అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాల నాయకులు ఎమ్మెల్సీ అనంత బాబును అరెస్ట్ చేయాలని నిరసన చేపట్టడం జరిగిం దన్నారు. తక్షణమే అరెస్టు చేయని నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరూ ఉద్యమం చేపట్టడం జరుగుతుందని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందుగుల మణికుమారి, నాయకులు దాట్ల శ్రీనివాస్, కాళ్ళ రవీంద్రబాబు, గొల్లపల్లి సత్యనారాయణ, కాపవరపు కుమార్, గొల్లపల్లి కామరాజు, పోలిపల్లి బాబి, గోర్తి సత్యనారాయణ, ఆర్.నవీన్, మెండెం సరయ్య, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతుంది. శుక్రవారం హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న 34 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వారిని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మరికాసేపట్లో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. లొంగిపోయి మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్ వాసులేనని పోలీసులు తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో 41 మంది మావోయిస్టులు.. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ, మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న సైతం లొంగిపోయారు. ఈ నెల రెండో వారంలో దాదాపు 30 మంది మావోయిస్టులు డీజీపీ ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. తాజాగా మరో 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే కావడం గమనార్హం. దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ 'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. దీంతో మావోయిస్టుల సంఖ్య దేశంలో దాదాపుగా తగ్గిపోయింది.

# కరప మండలం 23 గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు



**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ కరప మండల పరిధిలోని 23 గ్రామాల్లో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కాకినాడ డీఎల్‌డీవో వాసుదేవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అధికారులుగా తహసీల్దార్ తుమ్మల దుర్గా ప్రసాద్, ఎంపీడీవో జటావల్లభుల్ల శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవోలు సలాది వెంకట శ్రీనివాసరావు, కర్రీ శ్రీనివాసరావు, ఏఓ ఎల్‌బీ నరసింహం, ఎంఈఓ-2 పి. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ ముఖ్య ఉద్దేశాలపై అధికారులు వివరించారు. ముఖ్యంగా ఆత్మనిర్భర్ పంచాయతీలు, మహిళా నాయకత్వ అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ, సొంత వనరుల ద్వారా ఆదాయం పెంపు వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. గ్రామస్థుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి సాధ్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. విమానాశ్రయం టెర్మినల్‌లో బాంబు పెట్టినట్లు అగంతకులు మెయిల్ చేశారు. దీంతో ఎయిర్‌పోర్ట్ మట్నత్తం ఒక్కసారిగా కలకలం రేగింది. బాంబు బెదిరింపు విషయం తెలిసి ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ వింగ్ వెంటనే తనిఖీలు చేపట్టింది. తనిఖీల అనంతరం ఎటువంటి బాంబు లేదని నిర్ధారించింది. ఎవరో ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఇటీవల దేశవ్యాప్తంగా పాఠశాలలు, విమానాశ్రయాలు, న్యాయస్థానాలు వంటి వాటికి తరచుగా ఇలాంటి ఈ-మెయిల్స్, కాల్స్ వస్తున్నాయి.

# నితిన్.. గోల్డెన్ పాపతో హిట్టొచ్చేనా?



టాలీవుడ్ హీరోల కెరీర్‌లో కొన్నిసార్లు టాలెంట్ కంటే సెంటిమెంటే ఎక్కువ కనిపిస్తుంటుంది. ముఖ్యంగా నితిన్ విషయానికొస్తే, ఆయనకు హిట్ రావాలంటే ఒక పక్కా హీరోయిన్ సెంటిమెంట్ ఉండాలని ఇండస్ట్రీలో ఒక గట్టి నమ్మకం ఉంది. నిత్యా మీనన్ నుంచి రష్మిక మందన్నా వరకు.. నితిన్ కెరీర్ మలుపు తిప్పిన సినిమాల వెనుక హీరోయిన్ల లక్ ఫ్యాక్టర్ స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు మళ్ళీ అదే మేజిక్ రిపీట్ చేయడానికి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక క్రేజీ కాంబినేషన్ సెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి అందరి చూపు 'మిరాయ్' సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న రితికా నాయక్ వైపు ఉంది. అసలు విషయం ఏంటంటే, నితిన్ హీరోగా సితార బ్యానర్‌లో రాబోతున్న కొత్త సినిమా కోసం రితికా నాయక్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇది ఇంకా అధికారికంగా కన్ఫర్మ్ కాకపోయినా, ఆమెనే ఫస్ట్ ఛాయిస్ అని ఫిల్మ్ నగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. మిరాయ్ సినిమాలో రితికా స్క్రీన్ ప్రెజెన్స్, ఆమెకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ చూసి మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్. నితిన్ కెరీర్ ఇప్పుడు కొంత ఒడిదుడుకులో ఉంది కాబట్టి, రితికాలాంటి ఫ్రెష్ ఫేస్ తోడవ్వడం ఖచ్చితంగా ప్లస్ అవుతుందని టీమ్ భావిస్తోంది. రితికా నాయక్ ఇప్పుడు ఇండస్ట్రీలో ఒక 'గోల్డెన్ లెగ్'లా కనిపిస్తోంది. ఆమె ఇదివరకు నటించిన అశోక వనంలో అర్జున్ కూడా మంచి ఫలితాన్ని ఇచ్చింది. చేసిన తక్కువ సినిమాలైనా అమ్మడి అందానికి మంచి క్రేజ్ ఉంది. యూత్ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడంలో సక్సెస్ అయ్యే ఛాన్స్ ఉంది. గతంలో 'ఇష్క్' సినిమాతో నిత్యా మీనన్, 'భీష్మ'తో రష్మిక నితిన్ మార్కెట్‌ను ఎలాగైతే రిఫ్రెష్ చేశారో, ఇప్పుడు రితికా కూడా అదే రేంజ్‌లో లక్ తీసుకొస్తుందని ఫ్యాన్స్ ఆశపడుతున్నారు. సితార బ్యానర్ అంటేనే ఒక మినిమమ్ గ్యారెంటీ బ్రాండ్ కాబట్టి, ఈ క్రేజీ కాంబోపై ఇప్పుడే అంచనాలు మొదలయ్యాయి. నిజానికి నితిన్ గత కొన్ని సినిమాల ఫలితాలు ఆయన్ని కొంత ఇబ్బందుల్లోకి నెట్టాయి. 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' బాక్సాఫీస్ వద్ద నిలబడకపోవడంతో థియేట్రికల్ వాల్యూ తగ్గింది. ఇలాంటి టైమ్‌లో మళ్ళీ తన స్ట్రాంగ్ ఏరియా అయిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ వైపు ఫోకస్ పడింది. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలు తుది దశలో ఉన్నాయి. దర్శకుడు ఎవరు, కథా నేపథ్యం ఏంటి అనే వివరాలు త్వరలోనే బయటకు రానున్నాయి.

హీరోయిన్‌గా రితికా నాయక్ పేరు అఫీషియల్‌గా అనౌన్స్ అయితే మాత్రం సినిమా బిజినెస్ పరంగా కూడా ఒక మెట్టు ఎక్కుతుందనడంలో సందేహం లేదు. వరుస వైఫల్యాల తర్వాత నితిన్ ఆడుతున్న ఈ సేఫ్ గేమ్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. ఒక ఫ్రెష్ కాంబినేషన్, పక్కా కమర్షియల్ బ్యానర్ తోడైతే నితిన్ మళ్ళీ సక్సెస్ ట్రాక్ ఎక్కడం పెద్ద కష్టమేమీ కాదు.

# పర్ఫెక్ట్ టైమింగ్‌లో 'సతి లీలావతి'.. మెగా లావణ్యపై పాజిటివ్ వైబ్స్




వేసవి సెలవుల్లో థియేటర్లకు వచ్చే ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ ఒక పక్కా లోకల్ ఎంటర్టైనర్ సిద్ధమైంది. యాక్షన్ సినిమాలు, భారీ బడ్జెట్ హడావుడి మధ్య రిలేషన్ షిప్ డ్రామాలు పలకరించి చాలా కాలమైంది. ఆ లోటును భర్తీ చేసేందుకు లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జంటగా 'సతి లీలావతి' మే 8న రాబోతోంది. 'భీమిలి కబడ్డీ జట్టు' ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలో పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చే సినిమాల్లో ఏదో ఒక సీరియస్ ఎమోషన్ ఉంటుంది, కానీ 'సతి లీలావతి' మాత్రం పూర్తి సరదాగా సాగిపోయే కథ. భార్యాభర్తల మధ్య ఉండే ఆధిపత్య పోరాటాన్ని కామెడీ యాంగిల్‌లో చూపిస్తూనే, నేటి తరం జంటలు రిలేట్ చేసుకునేలా ఈ మూవీని రూపొందించినట్లు నిర్మాత నాగ మోహన్ తెలిపారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో నాగా మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లీన్ 'U' సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ఇంట్లోని చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ కలిసి చూడొచ్చని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. సినిమా సక్సెస్‌లో సంగీతం పాత్ర ఎప్పుడూ కీలకమే. మిక్కీ జె.మేయర్ అందించిన మెలోడీ సాంగ్స్ ఇప్పటికే వినేందుకు చాలా రిఫ్రెషింగ్‌గా ఉన్నాయి. అలాగే టీజర్ కంటెంట్ కూడా జనాలను బాగా ఎట్రాక్ట్ చేసింది. లావణ్య త్రిపాఠి కొణిదెల తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో మేజిక్ చేస్తుంటే, దేవ్ మోహన్ తన స్టైలిష్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. వీరికి తోడు సప్తగిరి, నరేష్, విటివి గణేష్ వంటి కమెడియన్ల టైమింగ్ సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పాలి. బినేంద్ర మీనన్ విజువల్స్ పోస్టర్లలోనే చాలా కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాయి. సాధారణంగా మే నెలలో వచ్చే సినిమాలకు సమ్మర్ అడ్వాంటేజ్ ఉంటుంది. వేడి తాపాన్ని మర్చిపోయి కాసేపు హాయిగా నవ్వుకోవాలని ఆడియన్స్ కోరుకుంటారు.

ఆ అంచనాలను అందుకోవడానికి 'సతి లీలావతి' పర్ఫెక్ట్ పాప్‌కార్న్ మూవీలా కనిపిస్తోంది. కేవలం రెగ్యులర్ ఎంటర్టైన్మెంట్ తరహాలో కాకుండా, భార్యాభర్తల బంధంలోని విలువను సున్నితంగా టచ్ చేసినట్లు తెలుస్తోంది. ఉదయ్ పొట్టిపాడు డైలాగ్స్ కూడా కథలోని ఇంటెన్సిటీని పెంచేలా ఉన్నాయని టీమ్ చెబుతోంది. ఇక సమ్మర్ హాలిడేస్ లో అన్ని వర్గాల ఆడియెన్స్ కోసం ఈ 'సతి లీలావతి' అస్త్రం సిద్ధమైంది. తాతినేని సత్య తన పాత ఫామ్ ను మళ్ళీ రిపీట్ చేస్తే, మే 8న బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ రావడం ఖాయం. ఒక ఫ్రెష్ జోడీని వెండితెరపై చూడాలనుకునే వారికి ఈ సినిమా ఒక మంచి ఆప్షన్ కాబోతోందని మేకర్స్ ధీమాగా ఉన్నారు. మరి ఈ సమ్మర్ బరిలో సతి లీలావతి ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో, భార్యాభర్తల చిలిపి గొడవలు ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తాయో వేచి చూడాలి.

# అడివి శేష్ 'డెకాయిట్'.. ఓవర్సీస్‌లో సైలెంట్ ర్యాంపేజ్!



పెద్ద స్టార్ల సినిమాలు కూడా విదేశీ గడ్డపై వసూళ్ల కోసం కష్టపడుతున్న తరుణంలో, ఒక మిడియం రేంజ్ సినిమా సైలెంట్‌గా వచ్చి రికార్డులు క్రియేట్ చేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అడివి శేష్ సినిమా అంటే ఏదో ఒక డిఫరెంట్ కంటెంట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో బలంగా ఉంది. అందుకే భారీ హడావుడి లేకపోయినా, కంటెంట్ మీద ఉన్న భరోసాతో ఆడియన్స్ సినిమా చూస్తారు. లేటెస్ట్‌గా 'డెకాయిట్: ఎ లవ్ స్టోరీ' ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద సాధిస్తున్న వసూళ్లు చూస్తుంటే శేష్ బ్రాండ్ వాల్యూ ఏంటో మరోసారి అర్థమవుతుంది. ఒక సినిమా ప్రాఫిట్ జోన్‌లోకి రావాలంటే మొదటి వీకెండ్ తరువాత కూడా క్లిక్ అవ్వాలి. 'డెకాయిట్' ఓవర్సీస్ టార్గెట్ 1.3 మిలియన్ డాలర్స్. అయితే, ఈ చిత్రం ఇప్పటికే ఆ మార్కును దాటేసి 1.4 మిలియన్ల డాలర్ల గ్రాస్‌తో అధికారికంగా లాభాల బాట పట్టింది. కథను నమ్ముకుంటే మార్కెట్‌లో ఎలాంటి మంచి కలెక్షన్స్ ఉంటాయి. 'మేజర్', 'హిట్ 2' సినిమాలతో శేష్ సంపాదించుకున్న క్రెడిబిలిటీ ఇప్పుడు ఈ సినిమాకు పెద్ద ప్లస్ అయ్యింది. మేకర్స్ సినిమాను భారీ పాన్ ఇండియా హంగులతో కాకుండా, కథకు అవసరమైనంత వరకే ఖర్చు పెట్టి రియలిస్టిక్‌గా తెరకెక్కించారు. దీనివల్ల రిలీజ్‌కు ముందే బిజినెస్ పరంగా బయ్యర్లు సేఫ్ జోన్‌లో ఉన్నారు. ఇప్పుడు వస్తున్న ప్రతి డాలర్ లాభాల కిందకే లెక్క.

ముఖ్యంగా యూఎస్‌లో ప్రీమియర్స్ నుంచే మంచి సినిమా అనే టాక్ రావడంతో వీక్‌డేస్‌లో కూడా వసూళ్లు నిలకడగా ఉన్నాయి. సెకండ్ వీకెండ్ నాటికి ఈ వసూళ్లు 1.5 మిలియన్ డాలర్స్ మార్కును తాకే అవకాశం ఉంది. నటన పరంగా అడివి శేష్‌తో పాటు మృణాల్ ఠాకూర్ ఎంపిక కూడా సినిమాకు బాగా హెల్ప్ అయ్యింది. పోస్టర్లలో ఆమె ఇంటెన్స్ లుక్, ఎమోషనల్ సీన్లు ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియే టర్లకు రప్పించగలిగాయి. ఇది కేవలం దోపిడీల చుట్టూ తిరిగే యాక్షన్ సినిమా మాత్రమే కాదు, బలమైన ప్రేమకథ కూడా అనే విషయం ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యింది. అందుకే యువ తతో పాటు కపుల్స్ ఈ సినిమాను చూడటానికి ఇష్టపడుతు న్నారు. అడివి శేష్ తనకంటూ ఉన్న ఒక ప్రత్యేకమైన మార్కె ట్‌ను పదిలపరుచుకున్నారు. స్టార్ డమ్ కంటే స్టోరీ పవరే గొప్పదని ఆయన మరోసారి నిరూపించారు. 'డెకాయిట్' ఇంకా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుండటంతో ఫైనల్‌గా ఈ సినిమా ఎక్కడ ఆగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# 'లెనిన్'ను ఇరికించేశారే..



టాలీవుడ్లో మరే కొత్త హీరోకూ అరంగేట్రంలో రాని హైప్ అక్కినేని కుర్రాడు అఖిల్‌కు వచ్చింది. మెగాస్టార్ తనయుడు రామ్‌చరణ్ తొలి సినిమా 'చిరుత'ను మించి.. అఖిల్ డెబ్యూ మూవీ 'అఖిల్'కు క్రేజ్ కనిపించిందంటే అతిశయోక్తి ఏమీ కాదు. అరంగేట్రానికి ముందే అతను ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించాడు. 'అఖిల్'నేరుగా సూపర్ స్టార్ అయిపోతాడని అక్కినేని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. కానీ ఊహించనిది జరిగింది. 'అఖిల్' డిజాస్టర్ అయింది. ఇక అప్పట్నుంచి హీరోగా నిలదొక్కుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాడు కానీ.. ఫలితం ఉండట్లేదు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'తో కాస్త కుదురుకున్నట్లే కనిపించినా.. 'ఏజెంట్'తో మళ్లీ పాతాళానికి పడిపోయాడు. ఇప్పుడిక తన ఆశలన్నీ 'లెనిన్' మీదే ఉన్నాయి.

కానీ ఈ సినిమాకు రిలీజ్ విషయంలో తలనొప్పులు తప్పట్లేదు. ఏప్రిల్ 30న 'పెద్ది'తో వస్తున్న రామ్ చరణ్ కోసం అఖిల్ తన సినిమాను మే 1 నుంచి వాయిదా వేసుకుంటున్నట్లు ప్రకటించుకున్నారు కానీ.. ఇందులో త్యాగం ఏమీ లేదని కొన్ని రోజులకే తేలిపోయింది. 'పెద్ది' వాయిదా పడ్డా సరే.. మే 1న 'లెనిన్'ను రిలీజ్ చేయలేని పరిస్థితి కనిపించేసరికి అసలు విషయం జనాలకు అర్థమైపోయింది. దీంతో అనవసర నెగెటివిటీ ముసురుకుంది 'లెనిన్' చుట్టూ. మే 1 నుంచి వాయిదా వేసినపుడు 'లెనిన్' కోసం ఎంచుకున్న కొత్త డేట్ జూన్ 25. కానీ ఇప్పుడు 'పెద్ది' కొత్త డేట్ అదే కావచ్చని జోరుగా వార్తలు వస్తున్నాయి. ముందు 'టాక్సిక్' జూన్ 4 నుంచి వాయిదా పడుతుందేమో ఆ డేట్‌కు వద్దామని 'పెద్ది' టీం అనుకుంది. కానీ 'టాక్సిక్' వాయిదా ఉండదని.. చెప్పిన డేటుకే వచ్చేస్తుందని తాజాగా సమాచారం అందడంతో.. ఆ సినిమా నుంచి మూడు వారాల గ్యాప్ తీసుకుని జూన్ 25న తమ సినిమాను రిలీజ్ చేయాలని 'పెద్ది' టీం ఫిక్సయినట్లే కనిపిస్తోంది. 'లెనిన్' గురించి ఆలోచించే పరిస్థితిలో 'పెద్ది' టీం లేదు. ఈ చిత్రం ఎప్పుడెప్పుడు రిలీజవుతుందా అని ఇటు ట్రేడ్.. అటు ఆడియన్స్.. మొత్తంగా ఇండస్ట్రీనే ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. 'పెద్ది'లాంటి భారీ చిత్రం వీలైనంత త్వరగా రావడం ఇండస్ట్రీకి చాలా అవసరం. కాబట్టి 'లెనిన్' కోసం 'పెద్ది' ఇంకా వెనక్కి వెళ్లే అవకాశం లేదు. ఇంతకుముందు డెడ్ లైన్ అందుకోలేని పరిస్థితుల్లో ఊరికే 'పెద్ది' పేరు చెప్పి 'లెనిన్'ను వాయిదా వేసింది టీం. కానీ ఇప్పుడు 'పెద్ది'తో తలపడలేక డేట్ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో ఈసారి డేట్ మార్చుకునే సమయంలో కారణం ఏం చెబుతారన్నది ఆసక్తికరం. మొత్తానికి రిలీజ్ డేట్ వ్యవహారం 'లెనిన్'కు పెద్ద తలనొప్పిగా మారింది పాపం.

# మదర్ ఫీడింగ్ రూమ్, మొబైల్ ఛార్జింగ్ కేంద్రం ప్రారంభం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** సర్వజనులకు ఉపయోగపడే విధంగా పోస్టల్ సేవలను మరింత సులభతరంగా, సౌకర్యవంతంగా చేయాలనే లక్ష్యంతో మదర్ ఫీడింగ్ రూమ్ మరియు మొబైల్ ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించినట్లు విశాఖపట్నం పోస్ట్ మాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్ అన్నారు. శుక్రవారం విజయ నగరం హెడ్ పోస్ట్ ఆఫీసును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, ముఖ్యంగా చిన్నారులతో పోస్ట్ ఆఫీసుకు వచ్చే తల్లులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు మదర్ ఫీడింగ్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వినియోగదారుల అవసరాలను గుర్తించి ఫోన్లను ఛార్జింగ్ చేసుకునేందుకు మొబైల్ ఛార్జింగ్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసినట్లు జయశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కె.శ్రీనివాసు, సహాయ సూపరింటెండెంట్‌లు జి.వి.రమణారావు, పి.సుందర్ నాయుడు, గజపతినగరం పోస్టల్ ఇన్స్పెక్టర్, బొద్దల ఉపేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వీయ గణనపై అవగాహనకు 26న 5-కె రన్

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** భారత జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విజయనగరం పట్టణంలో ఈ నెల 26వ తేదీ ఉదయం 6.00 గంటలకు "సెన్సస్ 5కే రన్" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ 5కే రన్ పైడితల్లి అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై, గాంధీ విగ్రహం (ఎస్‌బీఐ సమీపంలో), ఆర్‌టీసీ కాంప్లెక్స్, బాలాజీ జంక్షన్ మార్గంగా కోట జంక్షన్ వద్ద ముగుస్తుంది. జనగణన-2027 స్వీయ గణన కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కల్పించడం, ప్రతి వర్గానికీ ఈ కార్యక్రమాన్ని చేరువ చేయడం లక్ష్యంగా ఈ 5కె రన్ నిర్వహించబడుతోందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు పలు శాఖలకు బాధ్యతలు కేటాయించడం జరిగిందన్నారు. పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు చేపడుతుందని, మున్సిపల్ శాఖ మార్గం పరిశుభ్రత, త్రాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తుందని, మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. విద్యాశాఖ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. డీఎస్డీఓ కార్యాలయం సమన్వయం బాధ్యతలు నిర్వహిస్తుందని, తహసీల్దార్ అన్ని శాఖల సమన్వయం పర్యవేక్షించాలని ఆదేశించారు. క్రీడాకారులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువజన సంఘాలు మరియు ప్రజలు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

## - మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రజల సమస్యలను ప్రభు త్వానికి చేరవేసే వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని చెప్పడానికి ఈ హెల్త్ క్యాంప్ నిదర్శనమని కలెక్టర్ అన్నారు. ఈ మెగా ఉచిత క్యాంప్ ద్వారా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు, అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించడం ప్రధాన ఉద్దేశ్యమని వివరిం చారు. శిబిరంలో గుర్తించిన ఆరోగ్య సమస్యలకు తగిన ఫాలో-అప్ చికిత్స తీసుకోవాలని, ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులకు సంబంధించి గత రిపోర్టులను కలెక్టర్ పరిశీలించి తగు సలహాలు సూచనలు అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపర్నెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ రక్త పరీక్షలలో కిడ్నీ, లివర్ సంబంధం అన్ని పరీక్షలతో పాటు లిక్విడ్ ప్రొఫైల్, షుగర్ బిపి తదితర పరీక్షలు అన్ని నిర్వహిస్తారన్నారు. సేకరించి రక్త నమూనాలను బట్టి ప్రభుత్వ వైద్యుల సలహా మేరకు అవసరమైతే నిపుణుల సలహాలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామన్నారు. రక్త నమూనాలు ఇవ్వదలచిన జర్నలిస్టులు ఉదయం 7 గంటల నుండి ఖాళీ కడుపుతో వచ్చి రక్తం, యూరిన్ శాంపిల్స్ను అందించాలని ఆమె కోరారు. అంతేగాక గతంలో ఏమైనా ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే వాటికి సంబంధించిన రిపోర్టులను విధిగా తీసుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పి.వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు వారి విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయక వార్తా సేకరణలో నిమగ్నమై ఉంటారని, అటువంటి వారికి సరైన వైద్య సేవలు సలహాలు అందించే విధంగా పై అధికారులు, సమాచార శాఖ మాత్యులు ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్నెంట్ సహాయ సహకారాలతో ఈ ఉచిత మెగా క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. ఈ సదుపాయాన్ని జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ అనిత మాట్లాడుతూ ఎవరైనా స్వచ్ఛందంగా రక్తదానం చేయొచ్చని, వారికి తగిన సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు.

# నేర నియంత్రణలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు

## - సీ.ఐ జి.ఏ.వి.రమణ, ఎస్.ఐ యు.మహేష్




**బొండపల్లి.(గజపతినగరం), (రాజధాని వార్తలు):** మండలంలోని గొట్లాం బైపాస్ జంక్షన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ యు.మహేష్ మాట్లాడుతూ గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి ఏ వి రమణ ఆధ్వర్యంలో గొట్లాం బైపాస్ జంక్షన్లో నాలుగు(4) హై - రిజల్యూషన్ నైట్ విజన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. బైపాస్ రోడ్డు నాలుగు రోడ్ల కూడలి ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు చేసి వాహనాలు ఆపకుండా తప్పించుకొని వెళ్లిపోయిన వాళ్లను గుర్తించడానికి (హిట్ అండ్ రన్) సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్.ఐ యు.మహేష్ అన్నారు. అదేవిధంగా నేరం చేసి, చేయడానికి వచ్చిన వారిని గుర్తించడానికి ఉపయోగపడే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై యు మహేష్ విలేకరులకు తెలియజేశారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించడానికి అవకాశం కలుగుతుందని ఎస్.ఐ యు.మహేష్ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎల్ఎన్ పల్లిలో అగ్నిప్రమాదం

## - రెండు గడ్డివాములు దగ్ధం



**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా, సత్యవేడు నియో జకవర్గం, వరదయ్యపాలెం మండలంలోని సిఎల్ఎన్ పల్లి గ్రామంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ అగ్నిప్రమాదం వల్ల రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. గడిచిన మూడు సంవత్సరాలు ఇదే గ్రామంలో అగ్ని ప్రమాదాలు వరుసగా జరుగుతున్నా సంబంధిత అధికారులు అగ్నిప్రమాదంపై అవగా హన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అగ్నిమాపక వారోత్స వాలు గ్రామస్థాయిలో నిర్వహించి ఇళ్ల మధ్యలో గడ్డివాములను వేయడం వల్ల జరిగే అగ్నిప్రమాదాల గురించి అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతూ వున్నారు.

# ఆలయ పునర్నిర్మాణంపై మంత్రి ఆనం సమీక్ష

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కృష్ణపట్నంలో 1000 ఏళ్ళ క్రితం చోళులు నిర్మించిన చారిత్రాత్మక సిద్దేశ్వరాలయానికి పూర్వ వైభవం తీసుకు రావాలని సంకల్పించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ ఆలయాన్ని నెల్లూరు జిల్లాకే తలమానికంగా నిలిచేలా పునర్నిర్మిస్తామని తెలిపారు. శుక్రవారం ఉదయం ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామం లో ఉన్న అత్యంత ప్రాచీన శ్రీ కామాక్షిదేవి సమేత సిద్దేశ్వరాల యాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ పురావస్తుశాఖ చీఫ్ మునిరాజారెడ్డి, రాష్ట్ర దేవదాయశాఖ అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు, దేవదాయశాఖ అధికారులు, స్థానిక నేతలు మం త్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో కలిసి ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, పునర్నిర్మాణానికి సిద్ధం చేసిన మ్యాపులను కూడా పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణానికి చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయాన్ని పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 10, 11వ శతాబ్దాల మధ్య చోళులు నిర్మించిన ఈ ఆలయంలో ప్రాచీనతకు ఎలాంటి భంగం కలగకుండా, శిల్పకళా నైపుణ్యం చెక్కుచెదరకుండా యథాతథంగా పునర్నిర్మాణం చేపట్టేందుకు కేంద్ర, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ఆర్కియాలజీ అధికారులు, దేవదాయ శాఖతో కలిసి అధ్యయనం కొనసాగుతు న్నదని చెప్పారు. పూర్వీకులు అందించిన ఈ గొప్ప వారసత్వ సంపదను అత్యంత అపురూపంగా కాపాడుతూ పునర్నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అనేక సంస్కరణలు చేపట్టామని మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్యం పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 6170 ఆలయాలకు ప్రతినెలా ఒక్కో ఆలయానికి రూ.10 వేలు చొప్పున అందిస్తున్నామని, ఈ పథకానికి సంవత్స రానికి రూ.74 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. అలాగే 706 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.832 కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. టిటిడి ఆర్థిక సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా 5 వేల పైగా శ్రీవాణి భజన మందిరాలను గ్రామాల్లో నిర్మిస్తున్నామని, రూ.20 లక్షలు, రూ.30 లక్షలు,



రూ.40 లక్షలతో మూడు విభాగాలుగా మంజూరు చేస్తున్నామని వివరించారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మరికొన్ని శతాబ్దాల పాటు సిద్దేశ్వర స్వామి ఆలయం దేదీప్యమానంగా విరాజిల్లేలా పునర్నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిబద్ధతతో ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్ తరాలకు ఈ ఆలయ ఖ్యాతిని అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కోట్లాది రూపాయలతో ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు కూడా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. కేంద్ర పురావస్తు శాఖ చీఫ్ మునిరత్నం రెడ్డి మాట్లా డుతూ రాష్టంలో ఆలయాల అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కోట్లాది రూపాయలు ఆలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలయాల ప్రాచీనత దెబ్బతినకుండా పూర్వ వైభవం తీసుకు రావడానికి తమ శాఖ కృషి చేస్తున్నదని, ఇప్పటికే సింహాచలం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, అలిపిరి ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇదేవిధంగా సిద్దేశ్వరాలయాన్ని కూడా ప్రాచీనతను కాపాడుతూ పునర్నిర్మిస్తామని చెప్పారు. తొలుత సమీపంలోని వేణుగోపాల స్వామి ఆలయాన్ని కూడా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక నేతలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డిపాళెం యువతకు విపిఆర్ ఫౌండేషన్ క్రీడా సామాగ్రి పంపిణీ

**- యువతను క్రీడల పట్ల ప్రోత్సహించడమే విపిఆర్ ఫౌండేషన్ లక్ష్యం - శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరం - సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడాకారులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు యువత కృతజ్ఞతలు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుచ్చిరెడ్డిపాళెం పట్టణ యువతకు క్రీడా కిట్లను అందజేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని మొత్తం 20 వార్డులకు చెందిన యువకులకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 క్రికెట్ కిట్లు, 20 వాలీబాల్ కిట్లను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి వార్డులోని యువతకు నాణ్యమైన క్రీడా సామాగ్రిని అందించడం ద్వారా వారిలోని ప్రతిభను ప్రోత్సహించడమే విపిఆర్ ఫౌండేషన్ ఆశయమని ఆమె స్పష్టం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడాకారులకు అండగా నిలుస్తున్న విపిఆర్ ఫౌండేషన్ మరియు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బుచ్చిరెడ్డిపాళెం యువత ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని తెలుగుదేశం ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# అధికారాన్ని ఒక 'హోదా'గా కాకుండా ప్రజలకు సేవ చేసే ఒక 'బాధ్యత'గా భావించాలి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** అధికారం అనేది ఎప్పుడూ శాశ్వతం కాదు. ఏ చరిత్రను గమనించినా లేదా ప్రస్తుత సమాజాన్ని పరిశీలించినా, ఈ విషయం స్పష్టమవుతుంది శుక్రవారం ఉదయం తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కూటమి ప్రజా ప్రతినిధులకు మరియు కూటమి నాయకులకు సూచన చేశారు. అధికారంలో మనం చేసే పనులు, చూపే మానవత్వమే చివరకు నిలుస్తాయి. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఈరోజు అధికారంలో ఉన్నవారు రేపు సామాన్యులుగా మారవచ్చు. ప్రకృతి నియమం ప్రకారం ఏదీ శాశ్వతం కాదు, ముఖ్యంగా పదవులు మరియు హోదాలు. అందుకే అధికారంలో ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. అధికారాన్ని ఒక 'హోదా'గా కాకుండా, ప్రజలకు సేవ చేసే ఒక 'బాధ్యత'గా భావించినప్పుడే దానికి సార్థకత లభిస్తుంది. పదవిలో ఉన్నప్పుడు చేసే మంచి పనులే ఆ వ్యక్తికి శాశ్వతమైన కీర్తిని అందిస్తాయి. ఇది గుర్తు పెట్టుకోండి ముందుకు సాగితే మంచిది. అధికారం చేతిలో ఉన్నప్పుడు అహంకారం తలకెక్కకుండా, వినయంతో ప్రవర్తించడం గొప్ప నాయకుడి లక్షణం. అవినీతికి తావు లేకుండా, పారదర్శకమైన పాలన అందించే వారే ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు. ముఖ్యంగా నేటి యువత రాజకీయాల్లోకి లేదా పరిపాలనలోకి వచ్చినప్పుడు, అధికారం అనేది ఒక అవకాశం మాత్రమేనని, అది ప్రజల కోసం వినియోగించి, అవినీతికి తావులేని, సేవ చేయడానికి వచ్చిన అవకాశంగా గుర్తించాలి. "పదవి అనేది నీడ వంటిది అది వస్తుంది, పోతుంది. కానీ మనం వదిలి వెళ్ళే ప్రభావం మాత్రమే శాశ్వతంగా ఉంటుంది" అని కూటమి నాయకులను ఉద్దేశించి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు.

# రైతులు - అధికారుల సమన్వయంతోనే అధిక దిగుబడులు: జేడీఏ విజయ్ కుమార్



**కరప, (రాజధాని వార్తలు):** రైతులు, వ్యవసాయ శాఖ అధికారుల మధ్య సమన్వయం ఉన్నప్పుడే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి (జేడీఏ) ఎన్. విజయ్ కుమార్ అన్నారు. కరప మండలం నడకుదురు మార్కెట్ యార్డ్‌లోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల పరిధిలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి, మండల, సబ్‌డివిజన్, జిల్లా స్థాయిలలో సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జేడీఏ సూచించారు. లక్ష్యాల సాధనకు అవసరమైన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై గ్రామ వ్యవసాయ సహాయకులకు మార్గదర్శకాలు అందించారు. మే 15 నుంచి కాలువల ద్వారా నీటి విడుదల జరగనున్న నేపథ్యంలో రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. తొలకరి నారుమడులు, వెదజల్లే విధా నంలో విత్తనాలు వేసే రైతులు జూన్ చివరి నాటికి పనులు పూర్తి చేసుకుంటే సీజన్ సక్రమంగా ముందుకు సాగడమే కాక మూడో పంటకు కూడా అనుకూల పరిస్థితులు ఉంటాయని తెలిపారు. అకాల వర్షాలు నుంచి పంటలను రక్షించుకోవచ్చని వివరించారు. పొలాల్లో పిఎండిఎస్ విత్తనాల వినియోగం ద్వారా నేలలో తేమ నిల్వ ఉండి సారవంతత పెరుగుతుందని తెలిపారు. తొలకరిలో చదరపు మీటరుకు 33 కుదుర్లు ఉండేలా నాట్లు వేయాలని, ప్రతి మొక్కకు ఒకటి నుంచి రెండు పిలకలు ఉంచే విధానం పాటిస్తే సాధారణ దిగు బడితో పోలిస్తే 10-15 బస్తాలు అధిక దిగుబడి సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కరప సహాయ వ్యవసాయ సంచాలకులు కే.బాబురావు, కరప, కాజులూరు, తాళ్లరేవు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, బహుళ ప్రయోజన విస్తరణ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

# 29వ వార్డు వీధి విక్రయదారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఇటీవల కాలంలో 29వ వార్డు జె.కె అపార్ట్మెంట్ ఎదురుగా రోడ్డు వద్ద 18 షాపులు ఏళ్ల తరబడి వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్నాయి. ఆపరే షన్ లంగ్స్ మరియు ఇతర పిర్యాదులు కారణంగా 18మంది వారి జీవనోపాధి కోల్పోగా వారు 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్‌ను కలిసి వారి సమస్య తెలియజేయడం జరిగింది. విషయాన్ని 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ దృష్టికి తీసుకుని వెళ్లగా 18 మంది షాపు యజమానులకు ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ భరోసా కల్పించారు. ప్రతి రోజు ఉదయం వ్యాపారాలు చేసుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, శానిటేషన్ ఇబ్బందులు లేకుండా రాత్రి వరకు వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రతి రోజు ఇదే మాదిరిగా వ్యాపారాలు చేసుకోవాలని వ్యాపారస్తులకు తెలియజేయడం జరిగింది. జి.వి.యం.సి అధికారులకు కూడా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేసి తోపుడు బండ్లపై వ్యాపారాలకు అనుమతి ఇచ్చి వారి జీవనోపాధికి సహకరించాలని తెలియజేయడం జరిగింది. అడిగిన క్షణాల్లోనే వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పించిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అని వ్యాపారస్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

# పార్కుల్లో, స్టేడియంలలో నడకపై పన్ను అసత్య ప్రచారం

**- తప్పుడు, తప్పుదారి పట్టించే ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు, వాకర్లకు విజ్ఞప్తి - పార్కుల్లో, స్టేడియంలలో నడకకు జీవీఎంసీ ఎటువంటి రుసుములు వసూలు చేయడం లేదు - ఆంధ్రప్రదేశ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎపి ఫెర్వాస్) నడకపై పన్ను అసత్య ప్రచారాన్ని వాకర్స్ నమ్మవద్దని ప్రకటన : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పార్కుల్లో, స్టేడియంలలో నడకపై జీవీఎంసీ పన్ను వసూలు చేస్తుందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని, తప్పుడు ప్రచారమని, ప్రజలు, వాకర్లు ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విశాఖ నగరంలో ప్రజల ఆరోగ్యం, వినోదాన్ని దృష్టిలో ఉంచుకుని గత రెండేళ్లలో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో సుమారు 45 పార్కులను జీవీఎంసీ అభివృద్ధి చేసినదని, అలాగే మరో రూ.30 కోట్ల వ్యయంతో పలు క్రీడా మైదానాలు, స్టేడియంలను ఆధునీకరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఇటీవల స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంను రూ.18 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసి, ఎటువంటి ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా జీవీఎంసీ స్వయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్లకు తాగునీటి సదుపాయాలతో కూడిన శుభ్రమైన నడక మార్గాన్ని ఏర్పాటు చేయబడినట్లు పేర్కొన్నారు. గాజువాకలో రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంను రూ.10 కోట్ల చొప్పున అభి వృద్ధి చేసి, వాటి నిర్వహణకు ప్రతి నెలా లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సుమారు 180 పార్కులను జీవీఎంసీ ప్రత్యక్షంగా లేదా నివాసితుల సంక్షేమ సంఘాలతో కలిసి నిర్వహిస్తోందని, ఎక్కడా వాకింగ్ ఫీజు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం నగరంలోని ఏ పార్కులలోనూ, స్టేడియంలలోనూ వాకర్ల నుండి ఎలాంటి రుసుములు లేదా పన్నులు వసూలు చేయడం లేదన్నారు. కావున, నడకపై పన్ను అనే అసత్య ప్రచారాన్ని నమ్మకుండా ప్రజలు, వాకర్లు అటువంటి దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. నగరంలో నివాసిత సంక్షేమ సంఘాల ద్వారా నిర్వహిస్తున్న పార్కులలో కూడా ఎటువంటి వాకింగ్ ఫీజు వసూలు చేయడం లేదని, ఇది అసత్య ప్రచారమని, ఇటువంటి అసత్య ప్రచారాల వలన ప్రజలు, వాకర్లు ఆందోళనకు అపోహకు గురవుతున్నారని, అటువంటి ప్రచారాలను నమ్మ వద్దని, జీవీఎంసీ పార్కులలో ఎటువంటి రుసుములు వసూలు చేయడం లేదని ప్రజలు గమనించాలని ఆంధ్రప్రదేశ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎపి ఫెర్వాస్) పత్రికలలో ప్రకటించిందన్నారు. ప్రజలు, వాకర్లు ఈ విషయాన్ని కూడా గమనించగలరని కమిషనర్ పేర్కొన్నారు. "పార్కుల్లో, స్టేడియంలో నడకపై పన్ను" అనే తప్పుడు ప్రచారాలను ప్రజలు తిరస్కరించి, దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని, నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలకు, వాకర్లకు విజ్ఞప్తి చేశారు.

# 27 నుండి రెగ్యులర్ సర్వీస్‌గా "మెము" రైలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాజమండ్రి-కాకినాడ పోర్ట్ మధ్య నడుస్తున్న స్పెషల్ "మెము" రైలును ఈ నెల 27వ తేదీ నుండి రెగ్యులర్ సర్వీసుగా మారుస్తూ రైల్వే ఉన్నత అధికారులు నిర్ణయించారు. రైలు నంబరు 67301 రాజమండ్రి-కాకినాడ పోర్ట్ మెము సర్వీసు ఏప్రిల్ 27 నుండి ప్రారంభమవుతుండగా, తిరుగు ప్రయాణ రైలు నం. 67302 కాకినాడ పోర్ట్-రాజమండ్రి మెము సర్వీసు ఏప్రిల్ 28 నుండి ప్రతిరోజూ నడవనుంది. షెడ్యూల్ ప్రకారం, రైలు నం. 67301 రాజమండ్రి నుండి రాత్రి 10:40 గంటలకు బయలుదేరి అర్ధరాత్రి 12:40 గంటలకు కాకినాడ పోర్ట్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం. 67302 కాకినాడ పోర్ట్ నుండి ఉదయం 6:15 గంటలకు బయలుదేరి ఉదయం 8:15 గంటలకు రాజమండ్రి చేరుకుంటుంది. ఈ మెము రైలు ద్వారపూడి, అనపర్తి, బిక్కవోలు, మేడపాడు, సామర్లకోట, కాకినాడ టౌన్ స్టేషన్లలో ఆగుతుంది. ప్రతిరోజూ ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులకు ఈ రెగ్యులర్ మెము సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ఉన్నత అధికారులు సమాచారం ఇచినట్లు శుక్రవారం సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ చెప్పారు.

# డిగ్రీ కళాశాలకు ఎమ్మెల్యే స్థల పరిశీలన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోటలో డిగ్రీ కళాశాల ఏర్పాటునకు గానూ స్థల పరిశీలన పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప చేపట్టారు. డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చెయ్యగా శుక్రవారం ఎమ్మెల్యే చిన రాజప్ప స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనకన ఉన్న శిధిల హైస్కూల్ తరగతి గదులను పరిశీలించారు. అయితే కళాశాల నిర్మాణానికి గానూ 10 తరగతి గదులకు రూ. 30 లక్షలు నిధులు అవసరం ఉన్నట్టు ఈ సందర్భంగా ప్రాథమి కంగా వారు అంచనా వేశారు. ఈ నిధులకు సంబం ధించి, డిగ్రీ కళాశాల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్ మోహన్, బలుసు వాసు, తాతపూడి కృష్ణబాబు, అందుగుల జార్జి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# మలేరియా నిర్మూలనే అంతిమ లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు

## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మలేరియా నిర్మూలనే అంతిమ లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ నందు తన ఛాంబర్ నందు మలేరియా నివారణకు సంబంధించిన బ్యానర్లు, గోడపత్రి కలు, కరపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. 2030 సంవత్సరానికి మలేరియా నిర్మూలనే అంతిమ లక్ష్యంగా "ఇప్పుడే మనం సాధించగలం - ఇప్పుడు మనం తప్పక సాధించాలి" అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో సబ్ యూనిట్ అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు, పాంప్లెట్ల పంపిణీ ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి వైద్యులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ వి.సుజాత, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.అంశుదర్, ఇంచార్జి ఏఎంఓ ఓ.జయరాం, వివిధ సబ్ యూనిట్ అధికారులు మరియు డీఎంఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోలు, డీజిల్ కొరతతో ఇబ్బందులు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** సామర్లకోట, పెద్దాపురం పట్టణాలు, మండల పరిధిలో ఉన్న పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోలు లభించకపోవడంతో పలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నా యంటూ అధికారులు పేర్కొంటున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇటీవల పలు జిల్లాల్లో ఎన్నికలు జరగగా ఎన్నికల అనం తరం పెట్రోల్, డీజిల్‌పై రేటు పెరుగుతుందని పూకార్లు లేవడంతో బంకు యజమానులు పెట్రోల్, డీజిల్ అమ్మకాలు నిలుపుదల చేసి ఉంటారని పలువురు నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్రం పెట్రోల్, డీజిల్ రెట్లు పెరగవని పేర్కొన్నప్పటికీ బంకుల యజమానులు మాత్రం పెట్రోల్ డీజిల్ అమ్మకాలు నిలుపుదల, రేట్లు పెరిగిన తరువాత అమ్మకాలు చేపట్టే ఆలోచనల్లో ఉన్నట్టూ పలువురు నుండి సమాచారం వినవస్తోంది. పెద్దాపురం, సామర్లకోట పరిసర ప్రాంతాల్లో డీజిల్, పెట్రోల్ అందుబాటులో లేకపోగా, పెద్దాపురం రోడ్డులో ఉన్న ఒక బంకులో మాత్రమే డీజిల్, పెట్రోలు లభిస్తున్నాయని



తెలియడంతో శుక్రవారం రాత్రి పెద్దఎత్తున బంకు వద్ద వాహనాలతో క్యూ కట్టాయి. అయితే సంబంధిత బంకు యాజమానులు సైతం పెట్రోల్, డీజిల్ లేదంటూ చెప్పడంతో నిరాశగా వాహన దారులు వెను తిరుగుతున్నారు. పెద్దాపురం, సామర్లకోట బంకుల్లో పెట్రోల్ డీజిల్ నిల్వలను అధికారులు తనిఖీలు చేసి, వాహన దారులకు పెట్రోల్, డీజిల్‌ను అందుబాటులో తీసుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# ఎస్ఏఏపీ ఫుట్‌బాల్ లీగ్-26లో 10 మంది విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపిక



**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడలో డి.ఎస్.ఏ. మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎస్ఏఏపీ ఫుట్‌బాల్ లీగ్-26 ఎంపిక పోటీల్లో కరప మండలం అరట్లకట్ట గ్రామానికి చెందిన ఎస్ఎం ఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబర్చారు. ఒకే పాఠశాల నుంచి మొత్తం 10 మంది విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎంపికైన వారిలో ఆరుగురు ప్రధాన జట్టు ఆటగాళ్లుగా, మరో నలుగురు అదనపు ఆటగాళ్లుగా చోటు దక్కించుకున్నారు. గత పది సంవత్సరాల్లో కరప మండల పరిధిలో ఒకే పాఠశాల నుంచి ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అరుదైన ఘనతగా విద్యా వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడ విద్యా ఉపాధ్యాయుడు కౌర్ శిక్షణలో విద్యార్థినులు కృషి చేసి ఈ విజయాన్ని సాధించారు. ఈ నెల 27వ తేదీన అనంతపురం జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యా ర్థినులను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్, అసిస్టెంట్ ఫణి శర్మ, క్రీడా విద్యా ఉపాధ్యాయుడు కౌర్ తదితర ఉపాధ్యాయులు అభినందించారు. ప్రధాన జట్టు ఆటగాళ్లుగా, సమీరా బేగం, అపర్ణ, సృజన, సమీరా, జోత్స్న, రిషిక, అదనపు ఆటగా ళ్లుగా, తులసి, జెస్సికా, నవ్య, మహాలక్ష్మి ఎంపిక య్యారు.

# హెల్పింగ్ హాండ్స్ సేవా దాతృత్వం

**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తికి చెందిన హెల్పింగ్ హాండ్ సంస్థ అధినేత మునీర్ బాషా ప్రతినెల నిత్యావసర సరుకులు ఇవ్వడమే కాకుండా వారికుటుంబ ఆర్థిక పరిస్థితులు చూసి ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నగిరి వీధిలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేశారు. శ్రీకాళహస్తిలో ప్రతినెల ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులను అందజేస్తూ తమ అందజేస్తున్న నిత్యవసర సరుకులు కుటుంబీకులు ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో వారి ఇళ్ల వద్దకే స్వయంగా వారి ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉందో తెలుసు కొని మూడు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందుకున్నవారు మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ బాషా, వారి సంస్థ సభ్యులు తమకు ప్రతినెల తమ కుటుంబానికి కావాల్సిన నిత్యవసర సరుకులు అందజేయడమే కాకుండా తమ ఆర్థిక పరిస్థితిని చూసి తమకు 5000 రూపా యలు విరాళంగా అందజేయడం సంతోషంగా ఉందని, హెల్పింగ్ సంస్థ ఇచ్చిన ఈ విరాళంతో తమకు కావలసిన మెడిసిన్ కొనుగోలు చేసి తమ ఆరోగ్య రక్షణ, తమ కుటుంబ బాధ్యతలకు ఈ విరాళాన్ని ఉపయోగించుకుంటామని, హెల్పింగ్ అండ్ సంస్థకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత మునీర్ బాషా మాట్లాడుతూ తాము చేసే



చిన్న సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతినెల ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు అందజేయ డమే కాకుండా, వారి ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో తెలుసుకొని వారికి అండగా నిలవడం తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని, ఈ నేపథ్యం లోనే నేడు తమ వద్ద నిత్యవసర సరుకులు తీసుకుంటున్న, ఓ మూడు కుటుంబాలను పరిశీలించి, వారికి ఒక్కొక్క కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అయితే తాము చేస్తున్న ఈ సేవా కార్యక్రమం తమ చిల్డ్రన్ ఫ్యాన్సీ షాపు ద్వారా వచ్చే లాభాలతోనే ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తమ దుకాణంలో కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan